


పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న 94 మంది ఓటర్లు



కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పెసిలిటేషన్ కేంద్రంలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో 126 మంది దరఖాస్తు చేసుకోగా రెండు రోజుల వ్యవధిలో 94 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు.



ముగిసిన ప్రచారం.. మొదలైన ప్రలోభ పర్వం



కామారెడ్డి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. ప్రచారపర్వం మంగళవారంతో ముగియడంతో ప్రలోభాలకు తెరలేపారు. గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ అభ్యర్థులు ఆయా పార్టీల నేతలు ఓట్లు తమకు పడేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనెల

- ఎమ్మెల్సీ ఓటర్లకు ప్రలోభాలు
- ఓటర్ల చెంతకు మనీ, మందు
- ఒక్కో ఓటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు పంపిణీ
- జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల మొత్తం ఓట్లు 18,151
- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ



27న పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఓటర్లుగా ఉండే గ్రాడ్యుయేట్‌లు, టీచర్‌లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీల నేతలు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఉదయం వాకింగ్ చేసుకునే వారితో మొదలుకొని రాత్రి మందు.. విందు, సిట్టింగ్‌ల వరకు సాగుతోంది. ప్రధానంగా ఉపాధ్యాయులైతే నలుగురైదుగురిని ఒక బృందంగా ఏర్పాటు చేసి మందు పార్టీలు ఇస్తున్నారు. ఎలాగైన తమ వారికి ఓట్లు వేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సోషల్ మీడియాతో పాటు ప్రధాన పార్టీల అభ్యర్థులు అనుచరులతో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రచారం సాగించారు. మండలాల వారీగా ఇన్‌చార్జీలను నియమించుకుని బాధ్యతలను అప్పగించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం సోషల్ మీడియా ద్వారా ప్రచారానికి వినియోగిస్తున్నారు.

మనీ.. మందు

సార్వత్రిక ఎన్నికలను తలపించే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, ప్రలోభపర్వం కొనసాగుతోంది. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు వారికి కావాల్సినవి సమకూరుస్తున్నారు. జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల మొత్తం ఓట్లు 18,151 ఉన్నాయి. ఇందులో పట్టభద్రులవి 16,156 ఓట్లు ఉండగా ఉపాధ్యాయులవి 1,995 ఓట్లు ఉన్నాయి. ఈ ఓటరు జాబితా ప్రకారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లకు ఫోన్‌లు చేసి సమయం తీసుకుంటున్నారు. సాయంత్రం వారికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఒక్కొక్క రికి రూ.3వేలు, ఉపాధ్యాయ ఓటర్లకు రూ.5 వేల వరకు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం.

గంపగుత్తా ఓట్ల కోసం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే. దీంతో ప్రతీ ఓటరు ఇంటికి పార్టీ నాయకులు స్వతంత్ర అభ్యర్థుల మద్దతుదారులు వెళ్లి కలుస్తున్నారు. ఓటరుతో పాటు వారి స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఐదు నుంచి పది మంది వరకు బృందంగా ఉంటే వారికి ప్రత్యేక తాయిలాలు అందిస్తున్నట్లు సమాచారం. ఒక ఎన్నికలకు రెండు రోజుల ముందే మద్యం షాపులు మూసివేయడంతో సరుకు నిల్వలు ఉంచుతున్నారు. మరోవైపు ఆత్మీయ సమ్మేళనాల పేరిట 30 నుంచి 50 మంది ప్రత్యేక మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ సంఘ నేతలు ఇతర సంఘాల కార్యవర్గ సభ్యులతో బృందాలుగా ఏర్పడి పట్టణాలతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న ఓటర్లను ఇంటికి వెళ్లి మరీ కలుస్తున్నారు.

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యే పోటీ

గ్రాడ్యుయేట్ ఎన్నికల సమరంలో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ తరపున ఉట్కూరి నరేందర్‌రెడ్డి పోటీలో ఉండగా బీజేపీ తరపున అంజిరెడ్డి బరిలో ఉన్నారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో బీజేపీ తరపున కొమురయ్య, పీఆర్‌టీయూ బరిలో మహేందర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. వారి అనుచరులు ప్రచారంలో ముందున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తరఫున ఉమ్మడి జిల్లాల వారిగా సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావులు ప్రచారం నిర్వహించగా ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు అభ్యర్థుల తరఫున స్థానికంగా ఉండే ఆయా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొనడంతో మద్దతుదారులను గెలిపించుకునేందుకు క్షేత్రస్థాయిలో ఆయా పార్టీల నేతలు ఓటర్లకు తాయిలాలు అందించేందుకు వెనుకాడడం లేదు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా తాగు నీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్‌ల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిట్టింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గానికి 29 పోలింగ్ కేంద్రాల్లో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4,793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఓపీఓలను నియమించడం జరిగిందని తెలిపారు.

ఇంటర్, పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ మీడియట్ మొదటి, రెండో సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తామని 8,743 మంది మొదటి సంవత్సరం, 9,726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో 6,127 మంది బాలురు, 6,452 మంది బాలికలు పాల్గొననున్నారని తెలిపారు. 16 ఒకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడియన్స్, 11 మంది సిసెంటర్ కస్టోడియాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సిట్టింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుంచి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఇంటర్ నోడల్ అధికారి షేక్‌సలాం, డీఈవో రాజు, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ఠ

బందోబస్తు ఏర్పాటు చేశాం

- ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ సింధూశర్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8 రూట్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 8 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, పోలింగ్ బూత్ వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని తెలిపారు. నలుగురు డీఎస్పీలు, 80 మంది సీఐలు, 33 మంది ఎస్‌ఐలు, ఏఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుల్‌లు 58 మంది, కానిస్టేబుళ్లు 174 మంది, హోమ్‌గార్డ్సు 35 మొత్తం పోలీసు అధికారులు, సిబ్బంది 312 మంది అధికారులు పటిష్ఠమైన బందోబస్తు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. పౌరులు, ఓటర్లు నియమనిబంధన పాటించాలని ఎస్పీ కోరారు. క్యూలైన్‌లో నిల్చోని ఓటు వేయాలని ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లలోకి అనుమతి లేదని తెలిపారు. 163 బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ అమలులో ఉన్నందున 100,200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయని తెలిపారు.



మద్నూర్‌లో పట్టభద్రులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ

మద్నూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అంజిరెడ్డి, కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ కోరారు. మంగళవారం మద్నూర్ మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల నుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా ప్రాధాన్యత ఉందని ఎన్నికల్లో పాల్గొనేది విద్యావంతులు, మేధావులని గుర్తు చేశారు. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేవని అన్నారు. పట్టభద్రులైన మీరు మేధావులని ఎవరివల్ల సమస్యలు పరిష్కారం అవుతాయో ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఐదు డీఏలు, పీ ఆర్ సీ క్లియర్ చేస్తామని చెప్పి ఒకటి కూడా చేయలేదని ఆరోపించారు. మహిళలకు రూ.2,500 పెన్షన్, పింఛన్ల పెంపు, హామీలు. ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆమెతో పాటు జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజు, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ మాజీ శాసన సభ్యురాలు కుమారి అరుణతార, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప మండల నాయకులు తుకారాం, కృష్ణా పటేల్, సంతోష్, అజయ్ తదితరులు ఉన్నారు.

హరహర మహాదేవ

- నేడు మహా శివరాత్రి
- జిల్లా వ్యాప్తంగా ముస్తాబైనా శివాలయాలు
- శివనామస్మరణతో జాగరణకు సిద్ధమైన భక్తులు



కామారెడ్డిలోని శివకేశవ ఆలయం

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): హరహర మహాదేవ శంభో శంకర.. అంటూ శివనామస్మరణకు భక్తులు సిద్ధమయ్యారు. బుధవారం పవిత్ర శివరాత్రి పర్వదినం సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని శివాలయాలన్ని ముస్తాబయ్యాయి. ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి ఆలయాల్లో పూజలు నిర్వహిస్తూ భక్తకోటి ముక్కంటి సేవలో తరించనున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కిష్టమ్మరోడ్డులో గల శివకేశవ ఆలయం, గోపాలస్వామి రోడ్డులోని ఉత్తరద్వారా విలేలేశ్వరుని ఆలయం, హౌసింగ్ బోర్డు కాలనీలోని స్ఫటిక లింగంతో తయారు చేసిన శివ లింగంతో పాటు విద్యానగర్ కాలనీలోని శివాలయం, స్నేహపూరి కాలనీలోని నీలకంఠశ్వేర స్వామి, ముదాంగల్లిలోని శివాలయం, అడ్లూర్, దేవునిపల్లి, రామేశ్వర్‌పల్లి, టేక్రియాల్ శివాలయాలు, క్యాసంపల్లిలో రాజరాజేశ్వరాలయంతో పాటు రామారెడ్డి మండలం మద్దికుంట బుగ్గ రామలింగేశ్వరాలయం, ఉప్పల్‌వాయి, పోసానిపేట, తాడ్వాయి మండలంలో భీమేశ్వరాలయం, క్రిష్టాజివాడిలో రాజరాజేశ్వరాలయం, గాంధారి మండలంలో సంగమేశ్వరాలయం, సదాశివనగర్‌లో విశ్వేశ్వరాలయం, అమర్లబండ, దర్మారా వుపేట్, కల్వరాల్, దగ్గి, మల్లన్న గుట్టలో రాజరాజేశ్వరాలయం, మాచారెడ్డి మండలం బండరా మేశ్వరపల్లి రాజరాజేశ్వర ఆలయం, లింగంపేట మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని భక్తులు శివ నామ స్మరణతో ఉపవాస దీక్షలతో శివలింగాలను దర్శిం చుకొని బిల్వపత్రి ఆకులను సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకునేందుకు సిద్ధమ య్యారు. శివాలయాలన్ని జిల్లాలో ఉత్సవాల సంద డి నెలకొంది. శివనామస్మరణతో భక్తులు శివరాత్రి రోజు ఉపవాస దీక్షలు విడిచిన అనంతరం రాత్రి జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. హరహర మహాదేవ శంభోశంకర నామస్మరణతో భక్తులు శివుని తరించనున్నారు. ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ముస్తాబైన ఆలయాలు

అతిపూరతన ఆలయాలైన రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయాలు సైతం శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమయ్యాయి. స్వయంభూ బుగ్గరామలింగేశ్వరా స్వామి ఆలయం అతి పూరతనమైంది కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి 18కిలో మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరుడు భక్తులకు కోరికలు తీర్చే ఆరాధ్యదైవ్యంగా వెలిశాడని ప్రతీతి. కొండల మధ్యలో పచ్చని ప్రకృతి మధ్య ఆలయం ఉంది. త్రేతాయుగంలో అరణ్యవన వాసంలో కాశీ ఈశ్వేరున్ని దర్శించుకొని శ్రీరాముడు వస్తుండగా మార్గమధ్యంలో మద్దికుంట అటవీ ప్రాంతంలో స్వయాన రాతి బండపై శివలింగాన్ని చెక్కి ప్రతిష్ఠించారని పూర్వీకులు చెబుతుంటారు. శివలింగానికి అభిషేకం చేయడానికి నీరు అందుబాటులో లేకపోవడంతో శ్రీరాముడే నీటికొలను తవ్వి ఆ నీటి ద్వారా స్వామి వారికి అభిషేకం చేశారు. ప్రస్తుతం ఈ కొలనులో వేసవి కాలం సైతం నీరు అలాగే ఉంటుంది. శ్రీరాముడు స్వయంగా కొలను తవ్వడంతో ఈ కొలను బుగ్గగుండం అని పిలిచేవారు. అదే రానురాను బుగ్గరామలింగేశ్వరుడి మారిపోయింది. ఈ ఆలయంలో 365 రోజులుగా గాను 364 రోజులు నిత్యాన్నదానం చేస్తారు. తాడ్వాయి మండలంలోని సంతాయిపేట శివారులోని భీమేశ్వరాలయం స్వయంభుగా వెలసిన భీమేశ్వరస్వామిని పూలతో, తోరణాలతో ముస్తాబు చేశారు. ఈ ఆలయం వద్ద ఉన్న కోనేరులో భక్తులు స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని వారి మొక్కులను తీర్చుకుంటారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ రెండు ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి శివరాత్రి ఉత్సవాల్లో పాలు పంచుకుంటారు. ఈ రెండు ఆలయాలకు ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులను సైతం ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా కామారెడ్డి పట్టణంలోని శివకేశవాలయం, వితలేశ్వరుని ఆలయాలు, మాచారెడ్డి మండలంలోని బండ రామేశ్వరాలయం సైతం అతి పూరతన ఆలయం ఇక్కడ సైతం భక్తులు పెద్దఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పండ్ల ధరలకు రెక్కలు

శివరాత్రి సందర్భంగా పండ్లు, పూల ధరలకు రెక్కలు వచ్చాయి. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాల్లో పండ్ల వ్యాపారులు పెద్ద ఎత్తున పండ్ల దుకాణాలు ఏర్పాటు చేశారు. శివరాత్రికి భక్తులు ఉపవాస దీక్షలు చేసి సాయంత్రం వేళలో పండ్లను తీసుకుంటారు. పండ్లకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు రూ.20 నుంచి రూ.50 వరకు మామూళ్ల సమయంలో కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. పూలు సైతం అదేస్థాయిలో ధర పలుకుతున్నాయి. దీంతో సాధారణ సమయంలో ప్రస్తుతం ధరలకు నాలుగైదు పండ్ల రకాలు వస్తుంటే ప్రస్తుతం రెండు రకాల పండ్లను మాత్రమే కొనుగోలు చేసే పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.



పండ్లు కొనుగోలు చేస్తున్న మహిళలు

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
కామారెడ్డి - ఎల్లారెడ్డి
90322 16482
అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

ఫటా..ఫట్...

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

● స్రవంతి ఎస్సై దోమకొండ



దోమకొండ మండలంలోనిఅన్నిగ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని దోమకొండ ఎస్సైస్రవంతి ఆంధ్రజ్యోతితోమాట్లాడుతూ మరిన్ని వివరాలు వెల్లడించారిలా...

ఆంధ్రజ్యోతి: మీ పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి?

ఎస్సై:దోమకొండ పోలీసుస్టేషన్ పరిధిలో 9 గ్రామాలున్నాయి.

ఆంధ్రజ్యోతి:మండలంలోని యువతకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా?

ఎస్సై:యువతీ, యువకులకు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బాలికలు, బాలుర పాఠశాలలు, కళాశాలలో వివిధ అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా వివరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి:గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నారా?

ఎస్సై: ప్రతి గ్రామంలోని ప్రజలకు సీసీ కెమెరాల పనితీరు పట్ల అవగాహన సమావేశాలను పెట్టి తెలియజేస్తున్నాం. పలువురి సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తాం.

ఆంధ్రజ్యోతి:డ్రంకెన్‌డ్రైవ్ నివారణ చర్యలేమిటి?

ఎస్సై: మద్యం తాగి వాహనాలు నడపరాదని యువకులకు అవగాహన కల్పిస్తున్నాం.ఓవర్‌స్పీడ్ వెళ్లరాదని సూచిస్తున్నాం.మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వారినిజరిమానా కట్టిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ముత్యంపేట, దోమకొండ, అంబార్‌పేట, సంగమేశ్వర్ గ్రామాల్లో వారాంతపు సంతలు జరుగుతుంటాయి.సెల్ ఫోన్‌లు, డబ్బులు దొంగతనం జరిగిన సంఘటనలు ఉన్నాయా?

ఎస్సై: దోమకొండలోనే ఎక్కువ జనసంచారంతో కూడిన వారాంతపు సంత జరుగుతుంది. ప్రతి సోమవారం మధ్యాహ్నం నుంచి రాత్రి 8 వరకు జరిగే సంతలో బైక్‌పై పోలీసు కానిస్టేబుళ్లు ఇద్దరు, పెట్రో కారులో ఏఎస్సైతో పాటు ముగ్గురు పీసీలు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లను మఫ్టీలో ఉంచుతూ విధులు నిర్వహించడం జరుగుతుంది. మిగాతా గ్రామాల్లో ఉదయం పూట సంత జరుగడంతో ఎలాంటి దొంగతనాలు జరిగే అస్కారం లేదు.

ఆంధ్రజ్యోతి:మండల పరిధిలో ఆకాతాయిలు బైక్‌లపై త్రీబుల్ రైడింగ్‌తో పాటు ఓవర్ స్పీడ్ వెళ్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.పోలీసులు నుంచి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై:ఎవరైన ఓవర్‌స్పీడ్ వెళ్లిన,పోలీసుల నిబంధనలు పాటించకపోయినటువంటి వాహనాలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించకుంటే ఎంతటి వారినైన ఉపేక్షించే ప్రసక్తేలేదు.

ఆంధ్రజ్యోతి:శివరాత్రి పండగ సందర్భంగా దోమకొండలో రాత్రి రథాలు బస్టాండ్‌కు వస్తాయి. గడికోటలో సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ప్రజలు, భక్తులు ఉపవాసాలతో శివరాంమందిర్ ఆలయానికి మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద ఎత్తున వస్తుంటారు. మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై:శివరాత్రి పండగ సందర్భంగా సీఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో దోమకొండలో భారీబందోబస్తు నిర్వహిస్తాం.ముఖ్యంగా మహిళలు ధైర్యంగా ఆలయాలకువెళ్లి మొక్కులు తీర్చుకోవచ్చు. మఫ్టీలో కుడా మహిళాపోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు.ఎవరైన ఇతరులకు ఇబ్బందులు కలిగేలా,అసభ్యంగా ప్రవర్తిస్తేవారిపై కేసులు నమోదు చేస్తాం. ఎవరైన మహిళలను ఇబ్బందులు పెడితే వెంటనే 100కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

● (ఆంధ్రజ్యోతి, దోమకొండ)

తడిపొడి చెత్తపై అవగాహన



మహిళలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆర్మూర్‌టౌన్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి)మున్సిపల్ పరిధిలోని 19 వార్డులో మహిళలకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టార్ గజానంద్ తడిపొడి చెత్తతో పాటు హానీకరమైన చెత్త గురించి మహిళలకు అవగాహన కల్పించి మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యవరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ మహేష్‌బాబు, ప్రజ్ఞమెప్మా ఆర్‌పీ, తదిత రులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్సీ కవిత రూ.50వేల విరాళం

రెంజల్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయంలో జరిగే శివపార్వతుల కల్యాణం కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 50వేల రూపాయల నగదును బీఆర్ఎస్ యువజన నాయకుడు పిల్లల ప్రవీణ్, గ్రామ పెద్దలకు అందజేశారు. అడిగిన వెంటనే కాదనకుండా శివపార్వతుల కల్యాణం కోసం రూ.50వేల నగదును అందజేసిన ఎమ్మెల్సీ కవితకు గ్రామస్థులు రుణపడి ఉంటారని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లల సాయిలు, విలాస్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌హెచ్‌వో, తహసీల్దార్

ఆర్మూర్‌రూరల్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆర్మూర్‌ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్, తహసీల్దార్ సత్యనారాయణలు పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లకు తావి వ్వ కుండా పకడ్బందీగా ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని అధి కారులకు సూచించారు.ఈకార్యక్రమంలో హెచ్ఎం, టీచర్లు పాల్గొన్నారు.

గోవూర్ రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మోస్రా,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):మోస్రా మండలంలోని గోవూర్ గ్రామ శివారులో సోమవారం రాత్రిజరిగిన రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోధన్ మండలంలోని భవానీపేట గ్రామానికి చెందిన మాగిరి లింగారాం(57)అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై చేపలు అమ్ముటకు మోస్రా వైపు వెళ్లి చేపలు అమ్ముకుని తిరిగి తన స్వగ్రామం భవానీపేట వైపు వస్తుండగా గోవూర్‌శివారులో ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి కుమారుడు భూమేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోధన్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.డీసీఎం డ్రైవర్ అతివేగంతో ఈ ప్రమాదంజరిగినట్లు తెలిపారు.మృతుడికి కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం



పట్టభద్రులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ఫో ర్స్ నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతూ మంగళవారం మండ లంలోని కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటీసి గుల్లె రాజేశ్వర్ ఓటరు పట్ట భద్రులను కలిసి తమమొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేండ్ల రమేష్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, మునీర్, రొక్కెడ సంజీవ్, అన్వర్, జుంగల రాజాగంగారాంలు పాల్గొన్నారు.

రెంజల్: ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరు నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి అన్నారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులందరు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నరేందర్ రెడ్డిని గెలిపించాలని, నిరుద్యోగుల సమస్యల కోసం కృషి చేసే నాయకుడు నరేందర్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మె శ్రీను, లోక కృష్ణ, సాయాగౌడ్, ప్రభాకర్, ఆసాని అనిల్, సల్మాన్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్:రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పీసీసీ అధికార ప్రతినిధి ఏబీ.శ్రీనివాస్ (చిన్నా) అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14నెలల పాలనలో నిరుద్యోగ యువకులకు ఎన్నో ఉద్యోగాలు కల్పిం చడంతో పాటు మతిభ్రమిం చిన బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మాట్లాడుతున్నారని, నిరుద్యోగ యువత కాంగ్రెస్ పాలనలో ఆదరిస్తుండడంతో బీజేపీ నాయకులకు భ యం పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, బట్టు శంకర్, బోడమీది బాలకిషన్, ఎస్‌కె.బబ్లు, మీసాలరవి, పాషా, పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

నవీపేట,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న జరిగే మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో పోటీ చేస్తున్న అంజిరెడ్డికి మద్దతుగా మంగళవారం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, రాము, బునాది ప్రవీణ్, అరవింద్ రెడ్డి తదితరులున్నారు.

రెంజల్: పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ అన్నారు. మంగళవారం మండలంలోని బోర్గాం, సాటాపూర్, తాడ్‌బిలోలి గ్రామాలలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులందరు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీనాయకులు రాజేందర్, నరేష్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: గ్రాడ్యుయేట్, పట్టభద్రులు, ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి కోరారు. మంగళవారం మండలం



బ్రహ్మణ్‌పల్లి, తొర్లికొండలో ప్రచారం చేస్తున్న దృశ్యం

లోని బ్రహ్మణ్‌పల్లి, తొర్లికొండ గ్రామాల్లో పట్టాభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పద్మరెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు వంశీగౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేంధర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సంజీవ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఈర్ల భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

తొండాకూర్ సబ్‌స్టేషన్‌లో బ్రేకర్‌ను ప్రారంభించిన డీఈ



తొండాకూర్ సబ్‌స్టేషన్‌లో బ్రేకర్‌ను ప్రారంభించిన డీఈ శ్రీనివాస్

డొంకేశ్వర్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):డొంకేశ్వర్ మండలంలోని తొండా కూర్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం కొత్తగా బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు.ఈ బ్రేకర్‌ను డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. అంతకు ముందు సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులతో కలిసి పొలంబాట కార్యక్రమం నిర్వ హించారు. రైతుల సమస్యలను డీఈ అడిగితెలుసుకున్నారు. వాటి పరిష్కార మార్గాలను రైతులకు వివరించారు.ప్రత్యేకంగా తొండాకూర్‌కు బ్రేకర్‌ను ఏర్పా టు చేయడంతో రైతులు విద్యుత్ శాఖ అధికారులను సన్మానించి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ అశోక్, ఏఈ రమేష్, మాజీసర్పంచ్ దేవన్న, మాజీ ఉపసర్పంచ్ రాజేందర్, రైతులు సా యన్న, ప్రశాంత్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో 33/11 కెవి ఉప విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాపై ట్రాన్స్‌కో అధికారులు అవగాహన కల్పించారు. ఈ వేసవికాలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగ కుండా ఉండేందుకు కొత్తగా వీసీడీ బ్రేకర్ ఏర్పాటు చేశామని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ రవీంధర్, ట్రాన్స్‌కో అధికారులు రమేష్, ఉత్తమ్‌దేవి, ప్రవీణ్‌కుమార్, లైన్‌మెన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలి

● విద్యార్థులు ఒత్తిడితో చదవొద్దు

బోధన్‌రూరల్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలని కోర్టు న్యాయాధికారి శేషతల్ప సాయి అన్నారు. మంగళవారం బోధన్‌లోని విజయసాయి ప్రాథమిక పాఠశాల 25వ వార్షికోత్సవ మహోత్సవానికి కోర్టు న్యాయాధికారి శేషతల్ప సాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే అనుకున్న విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, పట్టణ సీఐ వెంకట రమణ, విజయసాయి పాఠశాల కల్పన, మేనేజర్ రాజశేఖర్, చక్రవర్తి, సువర్చన, ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దాబాపై నుంచి పడి ఒకరి మృతి

ఆర్మూర్‌రూరల్ , ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): నందిపేట మండల కేంద్రంలో సోమవారం రాత్రి మద్యం మత్తులో దాబపై నుంచి పడి గొల్ల చిన్న ముత్యం(25) మృతి చెందినట్టు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నందిపేట మండల కేంద్రంలోని రాజ్‌నగర్ ప్రాంతానికి చెందిన గొల్ల చిన్న ముత్యం కూలీ పని చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నాడు. సోమవారం రాత్రి రాజ్‌నగర్ దుబ్బా ప్రాంతంలో కల్లు డిపోలో మద్యం తాగిన తర్వాత తిరిగి మద్యం సీసా కొనుగోలు చేసి ఒక దాబపైకి వెళ్ళగా ప్రమాదవశాత్తు మెట్లపై జారీ పడి కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుని సోదరుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రెంజల్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):మండలంలోని కందకుర్తి అంతఃరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి గాయలు అయినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాటాపూర్ గ్రామానికి చెందిన మద్నూర్ గంగారాం, హనుమంతు ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై ధర్మాబాద్ వెళ్లి డోలు వాయిద్యం రిపేరు చేయించుకుని తిరిగి వస్తుండగా కందకుర్తి అంతఃరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మద్నూర్ గంగారాం అక్కడికక్కడే మృతి చెందగా హనుమంతుకు గాయాలు అవ్వడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన గంగారాంను పోస్టు మార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోధన్‌రూరల్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మంజీర సరిహద్దు గ్రామాల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేయడంతో ట్రాక్టర్లపై కేసు నమోదు చేశామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు నియమ, నిబంధనలతో కూడిన వారే ఇసుక రవాణా చేయాలన్నారు. ఉదయం వేళల్లో మాత్రమే ఇసుక రవాణా చేయాలన్నారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవీపేట,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ శివారులో మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని గ్రామస్థులు తెలిపారు. మృతుడు 35 నుంచి 40సంవత్సరాల మధ్యన ఉంటాడని, అతని ఒంటిపై డ్రాయర్ తప్ప ఇతర దుస్తులు లేవని అన్నారు. అతడికి కొంతకాలంగా మానసిక స్థితి బాగా లేదని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీసులకు గ్రామస్థులు వివరించారు.

నలుగురి నిందితులకు జైలు

మోస్రా, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):2018 సంవత్సరంలో మోస్రా గ్రామానికి చెందిన వృద్ధురాలితోపాటు ఆమె కుమారునితో గొడవపడి కొట్టిన విషయంలో నిందితులపై కేసు నమోదుచేసి, ఛార్జీషీటు వేయడం జరిగినది. ఇట్టి కేసులో మంగళవారం బోధన్ అడిషినల్ న్యాయాధికారి సాయి శివ నలుగురు నిందితులకు పది నెలల జైలు శిక్షతో పాటు ఆరువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు వర్ని ఎస్సై రమేష్ తెలిపారు. ఇట్టి కేసులో బాధితుల తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిఎచ్. రాణి వాదనలు వినిపించారు.

భక్తుల కోరికలు తీర్చే కలిగోట పుట్ట శివాలయం

● మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన శివాలయాలు

జక్రాన్‌పల్లి,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండలంలోని కలిగోట్ గ్రామంలో పుట్ట శివాలయం ఉత్సవాలకు ముస్తాబు చేశారు. కలిగోట్ గ్రామంలో వాగుఒడ్డు పక్కన పుట్ట శివాలయం వెలిసింది.అప్పటి నుంచి ఈ పుట్ట శివాలయానికి భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకుం టారు. కోరిన కోర్కెలు తీరుతున్నాయని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏడాది మహాశివరాత్రి సందర్భంగా పుట్ట శివాలయానికి జక్రాన్‌పల్లి మండల ప్రజలే కాకుండా జిల్లాలోని ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుం టారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఈ పుట్ట శివాలయాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకోవడానికి సుమారు 25నుంచి 30వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకోనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకోనున్న సందర్భంగా పుట్ట శివాలయం వద్ద ఎస్సై సీహెచ్.తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజికవర్గం రాజాన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో కొలువుదీరిన శ్రీభవాని శంబులింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి.శివమాళధారల చేసిన భక్తులు ఆలయంనుండి గ్రామ ప్రధన వీదుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెర్కిట్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆర్మూర్ పట ్టణంలోని సిద్దులగుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శివరాత్రికి ఒక రోజు ముందు శివపార్వతుల కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి, కోడిగెల మల్లయ్య, పొద్దుటూరిచరణ్‌రెడ్డి, బోండ్లఆనంద్,అజారిసతీష్,శంకర్, అలిశెట్టినరేష్, ప్రశాంత్‌గౌడ్, సిద్దుల గుట్ట సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాలలో వీడ్కోల సమావేశం

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): పెర్కిట్‌లోని తిరుమల గార్డెన్‌లో మంగళవారం క్షత్రీయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ కళాశాలలో నేర్చుకున్న నైపుణ్యాలు, మేళకువలతో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్‌కె.పాండే, వైస్‌ప్రిన్సిపాల్ నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెర్‌వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడి యేట్ సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యా ర్థులు వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థినిలు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, లెక్చరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒత్తిడి అధిగమిస్తేనే విజయం

ధర్పల్లి, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి) ఒత్తిడిని అధిగమిస్తామని విజయం సాధిస్తా రని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మహేష్, ప్రసన్నజ్యోతి, హరిత, జయలక్ష్మీ, అరుణ్, సురేష్‌బాబు, అరుణ్‌కుమార్, చిన్న బాలయ్య, విఠల్, ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

డిపో అభివృద్ధికి పాటుపడాలి

బోధన్‌రూరల్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బంది మెరుగైన సేవలు కల్పించి డిపో అభివృద్ధికి, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులకు సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్పించే బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. ఆర్టీసి సిబ్బంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంతో పాటు సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రభుత్వం మహిళ ప్రయాణికులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వారికి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో తోడ్పటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్, ఏఈ శ్రావణ్, ఎస్‌టీఐ లక్ష్మణ్, ఆర్టీసీ సిబ్బందిపాల్గొన్నారు.

ముప్కాల్‌లో బర్త్‌డే ఫ్లెక్సీల వివాదం



గ్రామపంచాయతీ సిబ్బందిపై మండిపడుతున్న అభిమానులు

ముప్కాల్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి) ముప్కాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జన్మదినం పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించడంతో వివాదం చెలరేగింది. పార్టీ గుర్తులు లేకుండా అభిమానులు ఏర్పాటు చేసుకున్న జన్మదినం ఫ్లెక్సీలను తొలగించడంతో పలువురు అభి మానులు సిబ్బందిపై మండిపడ్డారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లగా బహిరంగ ప్రదేశాల్లో ఏటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదని తెలపడంతో వివాదం సద్దు మనిగింది.

బేస్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థుల ఎంపిక

జక్రాన్‌పల్లి ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్ తెలిపారు. జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, సుద్దపల్లి క్రీడా మైదానంలో ఈనెల 21న జరిగిన జిల్లా బేస్‌బాల్ జట్టు ఎంపిక పోటీల్లో విద్యార్థులు చక్కని ప్రతిభ కనబర్చగా రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కేజీ టు పీజీ గ్రౌండ్‌లో ఈనెల 28నుంచి మార్చి 2వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంఈవో అభినందించారు. సుద్దపల్లిలో ఈనెల 22నుంచి 25వ తేదీ వరకు శిక్షణ పొందారన్నారు. బాలికల విభాగంలో అర్.గంగోత్రి, బి.మైత్రి, డి.వనజ, టి.సవిత, బాలుర విభాగంలో డి.మురళీ, బి.విష్ణుచైతన్య, సీహెచ్.సుశాంత్, ఎం.శివలు ఎంపికైనట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

మగ్గిడి రోడ్డు పనులు ప్రారంభం



మగ్గిడిలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న వినయ్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. మగ్గిడి గ్రామం నుంచి అమ్దాపూర్ మీదుగా నందిపేట మండలం వన్నెల(కె) సిద్దాపూర్ గ్రామాల వరకు రోడ్డు పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.9కోట్ల 47లక్షలు మంజూరు చేసింది. మగ్గిడి నుంచి వన్నెల్ మీదుగా నందిపేట మండలానికి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులను ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిప్రి జీవన్‌రెడ్డి, నాగరాజు, అశోక్, దేవరాజు, రాకేష్‌రెడ్డి, సిద్దపూర్ గంగాధర్, అమ్దాపూర్ రాజులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూ వదంతులను నమ్మొద్దు



చికెన్ వంటకాలను అందజేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): బర్డ్‌ఫ్లూ వదంతులను నమ్మొవొద్దని వెన్‌కాబ్ చికెన్ ప్రతినిధులు ప్రవీణ్, మల్లేష్, వరప్రసాద్, రాజు, బోధన్ ఏవన్ పౌల్ట్రీ ట్రేడర్ యాజమాని ఇలియాజ్ సేట్ పేర్కొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల చికెన్ సెంటర్ల సముదాయంలో చికెన్‌ఫ్రై, చికెన్ వంటకాలతలో పాటు కోడిగుడ్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరైన చికెన్ తినడానికి ఆసక్తి కనబర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని అవగాహన కల్పించారు. చికెన్ వ్యాపారులు, చికెన్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బర్డ్‌ఫ్లూపై వస్తున్న వదంతులను ప్రజలు నమ్మొవొద్దన్నారు. 100డిగ్రీల సెల్సియస్‌పై చికెన్ వండితే ఎలాంటి వైరస్ అయిన చనిపోతుందని పేర్కొన్నారు. ప్రజలు గతంలో లాగానే చికెన్ కొనుగోలు చేయాలని కోరారు.

పీహెచ్‌సీలో టీబీ వ్యాక్సినేషన్ ప్రారంభం



వేల్పూర్‌లో టీబీ వ్యాక్సినేషన్ ప్రారంభిస్తున్న జిల్లా టీబీ నియంత్రణ అధికారి


వేల్పూర్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):వేల్పూర్‌మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి టీబీకి సంబంధించిన ఇంజక్షన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీవై టీబీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో సై టీబీ పరీక్ష అనేది మానవ శరీరంలో టీబీ ఇంజక్షన్ ఉందో లేదో తెలుసుకోవడానికి ఉపయోగపడే ముందస్తు పరీక్ష అన్నారు.డయాబెటిక్, కాంట్రాక్టు దీర్ఘకాలిక వ్యాధు లతో బాధపడుతున్న వారు ఈ పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్, డాక్టర్ వీణ, డాక్టర్ శరత్‌చంద్ర, జిల్లా టీబీ కోఆర్డినేటర్ రవిగౌడ్, సీహెచ్‌వో నారాయణ, వేణు, తదితరులు ఉన్నారు.

108లో ప్రసవం తల్లీబిడ్డ క్షేమం

కోటగిరి, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పద్మశిల కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108కు సమాచారం అందించారు. ఆ మహిళను 108లో కోటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వారు బోధన్ ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేశారు. దీంతో ఆ మహిళను అంబులెన్స్‌లో బోధన్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే అంబులెన్స్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం కోసం బోధన్ ప్రభుత్వ దవాఖానాలో చేర్పించినట్లు 108 సిబ్బంది తెలిపారు. ఈఎంటీ నాగరాణి, పైలెట్ కరణ్ కృష్ణా తదితరులు ఉన్నారు.

ధర్మారంలో వివాహిత ఆత్మహత్య

నవీపేట,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారంకు చెందిన బోదాసు కీర్తి(30)అనే వివాహిత మహిళ సోమవారం సాయంత్రం గుర్తు తెలియని పురుగుల మందును సేవించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. మెదక్ జిల్లా చేగుంటకు చెందిన కీర్తిని 8సంవత్సరాల క్రితం ధర్మారంకు చెందిన వినోద్ కుమార్‌కు ఇచ్చి వివాహం జరిపించారని అన్నారు. పెళ్లి సమయంలో ఐదు తులాల బంగారం, రెండు లక్షల రూపాయల నగదుతో పాటు ఇతర సామాగ్రిని కట్నం కింద ఇచ్చారు. వీరికి ఏడు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. గత మూడు సంవత్సరాలుగా వినోద్ కుమార్ భార్య కీర్తిని లక్ష రూపాయల అదనపు కట్నం తేవాలని కోరుతూ శారీరకంగా, మానిసికంగా వేధిస్తున్నాడు. ఈ విషయంపై పలుమార్లు పెద్దలు నచ్చజెప్పినప్పటికీ వినోద్ కుమార్ తన పద్దతి మార్చుకోలేదు. ఇటీవల వినోద్ కుమార్ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. తన భర్త వేధింపులు భరించలేక ఈ నెల 24న సాయంత్రం కీర్తి గుర్తు తెలియని పురుగుల మందును సేవించింది. వెంటనే ఆమెను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందింది. మృతురాలి తల్లి సూర ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా మృతురాలి కీర్తి అంత్యక్రియలను మంగళవారం సాయంత్రం ధర్మారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముందు జాగ్రత్తగా పెద్ద ఎత్తున పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. నవీపేట ఎస్ఐ వినయ్, మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్‌లు బందోబస్తును పర్యవేక్షించారు.



● విద్యుత్‌కాంతుల మధ్య కంఠేశ్వర్ ఆలయం

ముస్తాబైన శివాలయాలు





కొనుగోదారులతో సందడిగా నిజామాబాద్ కూరగాయల మార్కెట్



పండ్లు కొనుగోలు చేస్తూ..

- పుణ్యప్రదం మహాశివరాత్రి పర్వదినం
- శివాలయాల్లో ఉదయం నుంచే ప్రారంభం కానున్న అభిషేకాలు, అర్చనలు
- ఉపవాస దీక్షలతో శివ ఆరాధన
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ
- పండ్లు, పూలకు పెరిగిన డిమాండ్



పూల దుకాణాల వద్ద..

నిజామాబాద్ కల్చరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా శివరాత్రి పర్వదినానికి ప్రసిద్ధ దేవాలయాలతో పాటు శివాలయాలు ముస్తాబయ్యాయి. శివాలయాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి వచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా హైమాక్స్ లైట్లు, టెంట్లు, పందిళ్లు, భారీ కేడ్‌లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తులు అధికంగా వచ్చే ఆలయాల్లో వాలంటీర్లు, పోలీసుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దర్శించుకునే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయం, శంభులింగేశ్వర ఆలయం, అమరేశ్వర ఆలయం, నందిగుట్ట శివాలయం, శ్రద్ధానంద్‌గంజ్‌లోని ఉమా మహేశ్వర ఆలయం, ప్రగతినగర్‌లోని మనోకామేశ్వర ఆలయం, మల్లారంలోని శివాలయం, బోధన్ ఏకచక్రేశ్వర ఆలయం, నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయం, కేదారేశ్వర ఆలయం, కందకుర్తి శివాలయం, అంక్సాపూర్‌లోని పాదరస శివాలయం, పోచంపాడ్ శివాలయం శివరాత్రి పండుగకు ముస్తాబబయ్యాయి.

పుణ్యప్రదం మహాశివరాత్రి పర్వదినం

శివునికి ప్రీతికరమైన మహాశివరాత్రి పర్వదినం పుణ్యప్రదమైనది. ప్రతియేటా మాఘ మాస బహుళ చతుర్థశి రోజున శివుడి జన్మించిన రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటారు. హిందూ సాంప్రదాయంలో శివుడు భౌతిక విషయాలను అందించే దేవుడిగా ఆరాధిస్తే విష్ణువుని మోక్ష ప్రధాతగా భక్తులు భావిస్తారు. శివుడిని పూజించిన వారికి సకల శుభాలతో పాటు కోరిన కోరికలు నెరవేరుతాయని శివపురాణం చెబుతుంది. ప్రతీరోజు శివ ఆరాధన చేసిన భక్తులకు భోలాశంకరుడి అనుగ్రహం లభిస్తుందని భౌతిక కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తారు. ప్రతీరోజు శివారాధన చేయలేని వారు మాసశివరాత్రి రోజైన లేదా ఏడాదికి ఒకసారి వచ్చే మహాశివరాత్రి పర్వదినంరోజైన చేయడంతో శివుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. మహాశివరాత్రి పండుగలో ఉపవాసం, శివునిపై ధ్యానం, ఆత్మపరిశీలన, సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించే వేదికగా నిలుస్తోంది. శివాలయాల్లో ఈ పర్వదినాన పగటిపూట ఉపవాసదీక్ష పాటిస్తూ రాత్రిపూట భజనలు, భక్తిపాటలతో జాగరణ చేయడం ప్రత్యేకతగా భావిస్తారు. శివుడు జన్మించిన లింగోద్భవ కాలంలో శివునికి పంచామృత అభిషేకాలతోపాటు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహిస్తే సంవత్సరం పొడవున వచ్చే వ్యాధులు, బాధలు తొలగిపోతాయని శాస్త్రం చెబుతోంది. భక్తులు శివరాత్రి పర్వదినాన్న శివ స్తోత్రాలను జపిస్తూ శివుడికి ప్రీతికరమైన శివతాండవం చేయడం అత్యంత శ్రేష్ఠంగా భావిస్తారు. శివరాత్రి పర్వదినాన్న పలు ఆలయాల్లో లింగోద్భవ పూజ ముగిసిన తర్వాత శివ పార్వతుల కల్యాణాన్ని నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది.

ఉపవాస దీక్షతో అభిషేకం, అర్చన

భక్తులు శివరాత్రి పర్వదినాన్న శివుడిని ఉపవాస దీక్షతో అభిషేకించడం, అర్చించడం ప్రత్యేకంగా భావిస్తారు. లింగానికి పంచామృత అభిషేకాలు నిర్వహించి శివనామాలతో ఏకబిల్వ పత్రాలు, గోగుపూవుతో పూజిస్తారు. పార్వతీదేవి శివుడిని తన భర్తగా పొందడానికి చేసిన కఠినమైన తపస్సు చేసినట్లుగా భక్తులు కఠిన ఉపవాస దీక్షతో పూజించిన వారికి శివఅనుగ్రహం లభిస్తుందని మార్కండేయ పురాణం చెబుతోంది. శివరాత్రి పర్వదినాన్న ఉపవాస దీక్షకు ఎంతప్రాముఖ్యత ఇస్తారో జాగరణకు అంతటి ప్రాధాన్యత ఇచ్చి సంపూర్ణమైన భక్తితో అర్చిస్తారు.

పండ్లు, పూలకు పెరిగిన డిమాండ్

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివుడికి అందించే పూలు, పండ్లకు డిమాండ్ పెరిగింది. శివుడికి ప్రీతికరమైన గోగుపూవు, ఏకబిల్వ పత్రాలకు డిమాండ్ పెరగడంతో వివిధ గ్రామాల నుంచి తీసుకొచ్చి అమ్ముతున్నారు. పూలతో పాటు రత్నపూరిగడ్డ, అంగూరు, తర్బూజా, అరటిపండ్లు, పేండ్ కజూర్, తదితర పండ్లకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు ఇదే అదనుగా చూసుకొని అధిక ధరలను పెట్టి విక్రయిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు తక్కువ ధరకే అమ్మిన వ్యాపారులు పండుగ సందర్భంగా అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దబజార్, మల్టీప్లెక్స్, పూలాంగ్ రోడ్, గోల్‌హనుమాన్, వీక్లీమార్కెట్, హనుమాన్ జంక్షన్, నీలకంఠేశ్వర్ బైపాస్‌రోడ్, పాలిటెక్నిక్ కళాశాల మైదానం రోడ్డు, గంజ్, బోధన్‌రోడ్, తదితర ప్రాంతాల్లో పూల, పండ్ల వ్యాపారాలతో సందడిగా మారాయి.

ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ

ఉమ్మడి జిల్లా పరిధిలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని శివాలయాల్లో దేవాదాయ శాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. గత వారం రోజులుగా ఉమ్మడి జిల్లా పరిధిలోని దేవాదాయ అధికారులతో ఇంచార్జి సహాయ కమీషనర్ రవీంధర్‌గుప్త పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ ఆదేశానుసారంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శివరాత్రి పర్వదినానికి రెండు రోజుల ముందే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించడంతో అన్ని దేవాలయాల్లో శివరాత్రి ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. శివరాత్రి పర్వదినాన భక్తులు ఉపవాస దీక్షను చేపట్టనుండటంతో భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు అందించే విధంగా ఏర్పాట్లు చేశారు.

CHANGE OF NAME & ADDRESS

I, KUMMA MALLANNA S/O KUMMA GANGARAM, MOTHER NAME: KUMMA LAXMI, WIFE NAME: KUMMA NAVANEETHA, R/O H.NO.2-12/1, ASHTA, MUDHOLE, (OLD NAMES & ADDRESS) CHANGED AS RUMMA MALLESH S/O RUMMA GANGARAM, AND MOTHER NAME: RUMMA LAXMI, WIFE NAME: RUMMA NAVANEETHA, R/O H.NO. 1-92, GUPAN PALLY, DIST. NIZAMABAD (NEW NAME & ADDRESS)

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
గంగాదేవి రైస్‌మిల్
ఆర్మూర్



ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్న ఆలయ సిబ్బంది

శంభుని గుడిలో విద్యుత్ వెలుగులు

కంఠేశ్వర్ ఆలయంలో క్యూ కోసం ఏర్పాటు చేస్తున్న కర్రలు

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
సంతోష్ రైస్‌మిల్
పెర్కిట్, ఆర్మూర్. సెల్: 9494895950
శ్రీకాంత్ ప్రొప్రై, ఆర్మూర్

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
యస్. నరేష్ కుమార్
ఖుదావంద్‌పూర్, నందిపేట్
పవన్ సేట్ నిజామాబాద్

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
ప్రొ॥ వేముల సురేష్ సెల్: 9398191716
వీరభద్ర అగ్రిమార్ట్
ఖానాపూర్, నిజామాబాద్
మావద్ద : విత్తనములు, ఎరువులు మరియు క్రిమి సంహారక మందులు లభించును

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
వెంకటేశ్వర ఇండస్ట్రీస్
కమ్మర్‌పల్లి

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
ప్రొ॥ కోలరాంరాజ్
శ్రీసాయికృప ఆయిల్‌మిల్ & రైస్‌మిల్
మామిడిపల్లి, ఆర్మూర్

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
శ్రీకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్
అక్లూర్, ఆర్మూర్.



నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయ లోపలి భాగం



విద్యుత్‌దీపాలతో అలంకరించిన ఆలయం

ముస్తాబైన నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయం

● తమ్ముడు వేములవాడలో అన్న నాళేశ్వర్‌లో కొలువుదీరారని భక్తులు విశ్వాసం

నవీపేట, ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని నాళేశ్వర్‌లోని చారిత్రక రాజరాజేశ్వర ఆలయం ముస్తాబైంది. నాళేశ్వర్ గోదావరి తీరన వందల ఏళ్ల పూర్వం ఈ ఆలయం స్వయంభు లింగంగా వెలిసిందని పూర్వీకుల విశ్వాసం. రాతి స్తంభాలతో నిర్మించిన ఈపురాతన ఆలయం ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉండడం విశేషం. వేములవాడలో కొలువైన రాజరాజేశ్వర స్వామిని తమ్ముడిగా, నాళేశ్వర్‌లో కొలువైన రాజరాజేశ్వర స్వామిని అన్నగా భక్తులు కొలుస్తుంటారు. శివరాత్రి రోజున స్థానిక రాజరాజేశ్వర ఆలయంలో కోడె దూడలను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించి ఆలయం ఎదురుగా ఉన్న రాతి స్తంభానికి కోడెదూడలను కట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఇటువంటి ఆచారం మన రాష్ట్రంలో ఒక్క వేములవాడలో ఈ పద్ధతిలో ఉంది. శివరాత్రి ఉత్సవాలకు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివస్తుంటారు.

ముప్కాల్, కొత్తపల్లిలో ముస్తాబైన శైవక్షేత్రాలు

ముప్కాల్, ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి, ముప్కాల్ గ్రామాల్లో శైవ క్షేత్రాలు శివరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుంద రంగా దేవదాయ కమిటీలు తీర్చిదిద్దారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పడిలేచిన మర్రిచెట్టు వద్ద కొత్తపల్లి రాజరాజేశ్వర దేవస్థానంలో ఆలయాన్ని రంగులు వేసి విద్యుత్ దీపాలను, చలువ పందిళ్లతో అలంకరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 25న మంగళవారం స్థాపిత దేవత పూజ, హోమం, నేడు శివరాత్రి పర్వదినం రుద్రాభిషేకం, బిల్వర్చన, 12గంటలకు శివపార్వతుల కల్యాణం, శివరాత్రి జాగరణ, భజన కార్యక్రమాలు జరుగుతాయని, రాత్రి లింగో ద్భవ కాలంలో బిల్వషేకం చే యనున్నట్టు అర్చకులు తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చలువ పందిరి, మంచినీటి వసతులు, పార్కింగ్ వ్యవస్థతో పాటు అన్ని ఏర్పాట్లు చేసినట్టు దేవా దాయ కమిటీ సభ్యులు తెలిపారు.

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, రైతు సోదరులకు, అధికారులకు, నాయకులకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మహాశివరాత్రి శుభాకాంక్షలు
AJITH TRADERS
Vill: Degam, Armoor.
శ్రీ బాలాజీ బిన్ని రైస్‌మిల్
గ్రా॥ దేగాం, ఆర్మూర్

మహా శివరాత్రి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, రైతు సోదరులకు, అధికారులకు, నాయకులకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహాశివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్
మారంపల్లి, మం॥ డొంకేశ్వర్



దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయం

భిక్కనూరు, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): భారతదేశ పుణ్యక్షేత్రాలైన పిలువబడే కాశీ, రామేశ్వరం, శ్రీకాళహస్తి, వేములవాడ దేవాలయాలతో సమానంగా పిలువబడి దక్షిణకాశీగా బాసిల్లుతున్న మండలంలోని శ్రీ పార్వతి సిద్ధరామేశ్వర ఆలయం నిత్యం భక్తులతో కిటకిటలాడుతోంది. ఈ ఆలయాన్ని సిద్ధగిరి, రామగిరి అనే యోగి పుంగవులు చాలా వందల సంవత్సరాల క్రితమే నిర్మించారని, దోమకొండ సంస్థానాధీశులు సిద్ధరామేశ్వర ఆలయాన్ని ఇలవేల్పుగా చేసుకోని ప్రార్థించినట్లు చరిత్ర చెబుతోంది. సిద్ధగిరి, రామగిరి ఇరువురు ఈశ్వరుడి ఆలయాన్ని నిర్మించడంతో దినికి శ్రీసిద్ధరామేశ్వర ఆలయంగా పేరువచ్చినట్లు పూర్వీకులు చెబుతారు. ఆలయంలో బ్రహ్మోత్సవాలు, శివరాత్రి, శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు, జాతర నిర్వహిస్తారు. శ్రీ పార్వతి సిద్ధరామేశ్వర ఆలయంలో మాతా భువనేశ్వరిమాతా, కుమారస్వామి, దత్తాత్రేయ, హనుమాన్, వీరభద్ర, నవగ్రహ ఆలయాలున్నాయి. ఆలయంలోని మూలబావి ఎంతో పవిత్రమైనది. పాతాళగంగతో సమానంగా భావించే ఈ బావిలోని నీటితో దీర్ఘకాలిక వ్యాదులు నయమవడంతో పాటు ఈ నీటితో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. మహాశివరాత్రికి ప్రత్యేక పూజల కోసం ఆలయంలో ఏర్పాట్లు చేశారు.

కోరికలు తీర్చే నందీశ్వరుడు

భీమ్‌గల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): భక్తుల కొంగు బంగారమై కోరిన కోరికలు తీర్చే నందీశ్వరునిగా ప్రసిద్ధిగాంచారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని నందిగల్లీలో గల నందీశ్వర ఆలయంలో రుద్రాదేవుడును వివాహం కాని వారు సంతానం కలగని వారు పూజిస్తే వివాహం, సంతానం జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో ప్రతినిత్యం భక్తులుహాజరై మొక్కులు తీర్చుకుంటారు. లక్ష్మీపరమేశ్వరులు ఆలయంలో వెలిసిన నందీశ్వరునిపై చెంతగల లింబాద్రిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారు వివాహానికి హాజరై కొలువుదీరినట్టు పురాణం చెబుతోంది. ఆలయంలోని శనీశ్వరునికి తడిబట్టలతో స్నానంచేసి మొక్కులు తీర్చుకుంటే అష్టశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

ప్రతీ ఏటా వైభవంగా వేడుకలు

ప్రతీఏడాది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నందీశ్వర ఆలయం వద్ద సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి మరుసటిరోజు అన్నదానం చేస్తారు. కార్యక్రమాలను వీక్షించేందుకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారు.



భీమ్‌గల్‌లో పార్వతిపరమేశ్వరులు ఆసీనులైన నందీశ్వర ఆలయం

వేడుక ఏదైనా..
సందర్భం ఎటువంటిదైనా
- వివాహ వార్షికోత్సవం
- స్వదేశీ, విదేశీయానం
- లీగల్ ప్రకటనలు
- పదవీ విరమణ
- శ్రద్ధాంజలి
- జన్మదినం
- షష్టిపూర్తి
- జయంతి
- వర్ధంతి
- క్లాసిఫైడ్స్

మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా అతి తక్కువ రేట్లకే శుభాకాంక్షలు తెలియజేయండి
ఆంధ్రజ్యోతి
ప్రకటనల కొరకు సంప్రదించండి
నిజామాబాద్ : 99854 11453, 95028 11466
99854 00076, 9948406282
ఆర్మూర్ & బోధన్: 99854 11453
కామారెడ్డి & బాన్సువాడ : 99854 11453

CLASSIFIEDS

CHANGE OF NAME
I, LASHKER SRINIDHI SANTHOSHINI (OLD NAME) R/O HNO: 5-6-523, PRAGATHI NAGAR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS LASHKAR SRINIDHI SANTHOSHINI (NEW NAME) D/O LASHKAR RAJESHWAR
AJZ

CHANGE OF NAME
I, LASHKER ARUNAKUMARI (OLD NAME) R/O HNO: 5-6-523, PRAGATHI NAGAR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS LASHKAR ARUNAKUMARI (NEW NAME) W/O LASHKAR RAJESHWAR
AJZ

CHANGE OF NAME
I, LASHKER RAJESHWAR (OLD NAME) R/O HNO: 5-6-523, PRAGATHI NAGAR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS LASHKAR RAJESHWAR (NEW NAME) S/O LASHKAR GANGARAM
AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
ప్రతి 4 లైన్లకు 190/- అదనపు లైన్‌కు రూ.45/- GST 5% Extra

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282, కామారెడ్డి : 9985411453

18 ఏళ్లలోపువారిని కల్లుదుకాణాలకు రానివ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ చైతన్యరెడ్డి

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి):18ఏళ్లలోపు ఉన్న పిల్లలను కల్లుదుకాణాలకు రానివద్దని ఏఎస్పీ చైతన్యరెడ్డి కలువిక్రయదారులకు సూచించారు. మంగళవారం కామారెడ్డి సబ్‌డివిజన్ కార్యాలయంలో కల్లు దుకాణాల యాజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కల్లుదుకాణంలో 6 సీసీకెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, 18 ఏళ్లలోపు పిల్లలను లోనికి రానివద్దని,పిల్లలకు కల్లుకూడా విక్రయించవద్దని తెలిపారు. కల్లుకంపౌండ్‌లో చిన్నపిల్లలు కనబడితే ఆ కంపౌండ్ యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ పరిశీలన



ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి రామ్మోహన్ మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ వద్ద తగు ఏర్పాట్లు, భద్రత కల్పిం చాలని మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్‌కు సూచించారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి తహసీల్దార్ అల్లం మహేందర్ కుమార్, ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, ఎస్‌ఐ మహేష్‌లు ఉన్నారు.

మద్యం మత్తులో డయల్ 100కు కాల్ చేసిన ఒకరికి బైండోవర్

లింగంపేట,ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి):మండలంలోని భవానిపేటకు చెందిన దర్శనం ఈశ్వర్ మద్యం మత్తులో పదె పదె డయల్ 100కు కాల్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో ఆయనను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశా రు. ఈశ్వర్ సోమవారం రాత్రి డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు ఇబ్బ ంది పెట్టడంతో మంగళవారం ఉదయం భవానిపేటకు వెళ్లి అతనిని అరెస్ట్ చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై వెంకట్‌రావు తెలిపారు. అత్యవసరమైతేనే 100కు ఫోన్ చేయాలని అనవసరంగా 100కు ఫోన్‌చేసి పోలీసుల విధులకు అటంకం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్‌ఐ మహేష్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్ట కింద తండాకు చెందిన కేడావత్ రెడ్యా (26) అనే వ్యక్తికి అతని తండ్రి పోషణ విషయంలో చిన్న పాటి గొడవలు కొంత కాలంగా జరుగుతున్నాయని, ఇట్టి గొడవల విషయంతో గ్రామపెద్దల సమక్షంలో మాట్లాడగా తండ్రి కొడుకులకు మాటకు మాట పెరిగి క్షణికావేశంతో రెడ్యా మనస్థాపన చేసింది. మంగళవారం ఉదయం వారి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

సింగిరాయిపల్లిలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రామారెడ్డి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగిరాయిపల్లి గ్రామంలో అనుమతి లేకుండా అక్రమంగా నడిపిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు రామారెడ్డి ఎస్సై నరేష్ తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సింగిరాయిపల్లి గ్రామానికి చెందిన రామాగౌడ్ ట్రాక్టర్‌ను గ్రామానికి చెందిన మహిపాల్ అనే డ్రైవర్ అనుమతి లేకుండా నడపడం వల్ల ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ వివరించారు.

శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

బిచ్కుంద,ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): బిచ్కుంద మండలం మల్కాపూర్ హనుమాన్ గుడి నుంచి శివస్వాములు శ్రీశైలం బయలుదేరివెళ్లారు. మహాశివరాత్రి పురస్కరించుకుని 41 రోజులపాటు శివమాల దీక్ష చేపట్టిన శివస్వాములు ఇరుముల్లు కట్టుకుని దీక్ష విరమణకోసం,జ్యోతిర్లింగ దర్శనార్థం శ్రీశైలం బయలుదేరి వెళ్లారు.

అంగన్‌వాడి సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి):అంగన్‌వాడి టీచర్‌లు, ఆయాలను వేధింపులకు గురిచేస్తున్న జుక్కల్ అంగన్‌వాడి సూపర్‌వైజర్ వినోద్‌పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ పీడీ ప్రమీలకి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి సూపర్‌వైజర్ ఎక్కడ పనిచేస్తే అక్కడ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందని గతంలో మద్నూర్, డొంగ్లీ ప్రాంతాలలో వేధింపులతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతే అక్కడి నుంచి జుక్కల్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారని అక్కడ కూడా 32 మంది టీచర్‌ల జీతాలు అక్రమంగా తప్పుడు పద్ధతిలో కట్‌చేయడం జరిగిందని ఇప్పటి వరకు మద్నూర్ సీడీపీఓ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

తాడ్వాయి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా కూలీలతో పని చేయించాలని పేర్కొన్నారు. 20 మంది కన్నా తక్కువ మంది కూలీలు ఉన్న క్షేత్ర సహాయకులకు మెమోలు జారీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శులు సైతం ఉపాధి హామీ పనుల పట్ల దృష్టి సారించాలని క్షేత్ర సహాయకులు లేని చోట పూర్తిగా వారధి బాధ్యతని పేర్కొన్నారు. గ్రామాల్లో టాక్స్ కలెక్షన్స్ సైతం పూర్తిస్థాయిలో చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ సవిత, ఏపీవో కృష్ణ గౌడ్, టిఏలు స్వామి, మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కరాటే పోటీలలో తమ సత్తాచాటి పతకాలు సాధించారు. సంగా రెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వారియర్స్ మార్షియల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించగా పెద్ద కొడప్‌గల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటి 5 బంగారు పతకాలు, 6 వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కమల మాట్లాడుతు కరాటే పోటీలలో విద్యార్థులు సత్తాచాటి పతకాలు సాధించడం అభినందనీయమని తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు కరాటే ఇన్‌స్ట్రక్టర్ శివ ప్రసాద్‌ను మంగళవారం తహసీల్దార్ దశరథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగనాథ్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన త్రిలింగ రామేశ్వరాలయం

● నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా ఉత్సవాలు ● అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంతో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన శైవ క్షేత్రమైన మండలంలోని తాండూరు గ్రామంలోని త్రిలింగ రామేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాలకు వేలాదిగా భక్తులు ఆలయాన్ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుతారు. ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మహా శివరాత్రి రోజున ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, రాత్రి జాగరణ, భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈనెల 27న గురువారం సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు. ఈనెల 28న శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. మార్చి 1న శనివారం పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం కీసీ మహారాజు ప్రత్యేక సందేశం కార్యక్రమం ఉంటుంది. ఈ నాలుగు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు



ఉత్సవాలకు ముస్తాబైన తాండూర్‌లోని త్రిలింగ రామేశ్వరాలయం

కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, హైదరాబాద్, తదితర జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు, ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు తెలిపారు.

నీటి కుంటలో పడి ఇద్దరు బాలురు మృతి



ఆసుపత్రి వద్ద రోదిస్తున్న బాలుర కుటుంబీకులు

● చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాతు కుంటలో పడ్డ బాలురు
● కామారెడ్డి పట్టణశివారులోని రామేశ్వర్‌పల్లి వద్ద ఘటన
● ఇద్దరు బాలురు మృతితో గ్రీన్‌సిటీలో విషాదం

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రామేశ్వర్‌పల్లి వద్ద గల కుంటలో పడి కుంబసంతోష్(10), జగన్నాథం శివ (10) అనే బాలురు మృతిచెందినట్లు దేవునిపల్లి ఎస్‌ఐ రాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి....కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రీన్‌సిటిలో నివాసం ఉండే కుంబనాగేంద్రబాబు కూమారుడు కుంబ సంతోష్, జగన్నాథం నాగరాజు కూమారుడు జగన్నాథం శివలతో పాటు అక్కడే నివాసం ఉండే జంపన్న, ఏడుకొండలు సోమవారం సాయంత్రం పాఠశాలల నుంచి ఇంటికి వచ్చి కొద్దిసేపటికి సైకిల్‌పై రామేశ్వర్‌పల్లి వద్దగల కుంటలో చేపలు పట్టెందుకు వెళ్లారు. కుంబసంతోష్, జగన్నాథం శివలు చేపలు పట్టెందుకు ప్రయత్నిస్తుండగా కాలుజారీ ఇద్దరు నీటికుంటలో పడి మునిగిపోయారు. దీంతో జంపన్న, ఏడుకొండలు ఇంటివద్దకు వచ్చి జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వారు కుంటవద్దకు వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికి కుంటలోంచి సంతోష్‌శివలను పైకి తీశారు. వెంటనే వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకె ళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో రెండు మృతదేహాలను కుటుంబీకులు ఇంటికి తీసుకెళ్లారు.ఈ విషయం తెలుసుకున్న దేవునిపల్లి పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబసభ్యులు నిత్యం కూలీపని చేసుకుంటూ ఉంటారు. మృతుడు శివ ఓ ప్రైవేట్ పాఠశాలలో 4 వతరగతి చదువుతుండగా, సంతోష్ సమీపంలోని ఓ పాఠశాలలో రెండోతరగతి చదువుతున్నాడు. ఇద్దరు బాలుర మృతితో గ్రీన్‌సిటి ఏరియాలో విషాదం నెలకొంది. ఇద్దరు మృతిచెందడంతో కన్నతల్లిదండ్రులకు కడుపుకోతమిగిలింది. మృతుల కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బీర్కూర్‌లో జాతీయ సైన్స్ మేళా

బీర్కూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ మేళాను నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన సైన్స్‌మేళ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. బీర్కూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైన్స్ మేళాలో పాల్గొన్నారు. వారు ప్రదర్శించిన పరికరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా రూపొందించిన సెన్సార్ పరికరం ఎంతగానో ఆకట్టుకుంది. తక్కువ ఖర్చుతో తయారు చేసిన ఈ సెన్సార్‌ను కారులో ఏర్పాటు చేసుకుంటే, అగ్ని ప్రమాదం, కాలుష్య ప్రమాదం, నీటి ప్రమాదం నుంచి ఎలా కాపడుతుందో విద్యార్థులు ప్రయోగాత్మకంగా చూపించారు. కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో ధాన్యం సంచిలో నింపే పరికరం రూపొందించారు. గుండె ఏ విధంగా పనిచేస్తుంది, రోడ్డు ప్రమాదాలను



బీర్కూర్‌లో సైన్స్ మేళాను పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకన్న

అరికట్టడానికి విద్యార్థులు కొత్త రకం సిగ్నల్ వ్యవస్థను తయారు చేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సైన్స్ మేళాను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాధాకృష్ణ, శివరాం, క్యాకయ్య, దశరథ్, మల్లీశ్వరి, భరత్ కుమార్, సోమేశ్వర్, రవంతి, ఉదయ్ కుమార్, రామాంజనేయులు, జయశ్రీ, గంగామణి, ప్రసాద్, విద్యాసాగర్, శ్రీనివాస్, లైన్స్ క్లబ్ ప్రతినిధి మేకల విట్టల్ పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు అవగాహన

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): స్వయం పోషకాలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు అందించినప్పుడే వారిలో చక్కని ఎదుగుదల ఉంటుందని ఇందిరా క్రాంతిపథం పిఓటి జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో పోషకాహారం అంశంపై నిర్వహించిన సదస్సులో గ్రామ మహిళ సంఘా సభ్యులనద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతు గర్భిణీ స్త్రీలు సరియైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన పండంటి బిడ్డలు పుడతారని పోషకాలతో కూడిన ఆహారం ఏ విధంగా లబిస్తుందో మహిళలకు అవగాహన కల్గించారు. దీంతో పాటుగానే పుట్టిన చిన్నారులకు కూడ సరియైన పోషకాలతో కూడిన ఆహారం అందిస్తే వారిలో ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏపిఎం దూప్‌సింగ్, సిసిలు స్వామిగౌడ్, బాలాజీ, అకౌంటెంట్ రమేష్ గ్రామ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ముస్తాబైన శివాలయాలు

లింగంపేట, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని పలు గ్రామాలలోని శివాలయాలు శివరాత్రి సందర్భంగా అందంగా ముస్తాబ య్యాయి. మండలంలోని లింగంపేటలో జోగినాథ ఆయలం, నగరేశ్వర ఆలయం, రామాలయంలోని శివాలయం, కోర్పోల్‌లోని హరిహర దేవాల యం, అయ్యపల్లిలోని ప్రభుస్వామి దేవాలయం, మెంగారంలోని రాజరా జేశ్వర ఆలయం,బోనాల్‌లోని ప్రభుస్వామి ఆలయాలతో పాటు మండలం లోని పలు దేవాలయాలు భక్తుల మొక్కులను తేర్చేందుకు సిద్దమ య్యాయి. శివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉండే భక్తుల కోసం మండల కేంద్రంలోని పండ్ల దుకాణాలలో భక్తులు కిక్కిరిసారు. పండ్ల ధరలు రెంటింపు ఉన్నప్పటికి భక్తులు పండ్లను కొనుగోలు చేశారు.



కోర్పోల్‌లో ముస్తాబైన హరిహర దేవాలయం

ముత్యంపేటలో అన్నదానం

దోమకొండ, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి):మండలంలోని ముత్యంపేట గ్రామంలో గత వారం రేణుకాదేవి వార్షికోత్సవం నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులు ఓడిబియ్యం సమర్పించారు. ఓడిబియ్యంను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చీరల వేలంపాట నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల సంస్మరణ సభకు తరలిన నాయకులు

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన మాదిగ, అనుబంధ కులాల సంస్మరణ సభకు పెద్ద కొడప్‌గల్ మండలం నుండి మాదిగ నాయకులు తరలివెల్లారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ సభ కు రాష్ట్ర మంత్రి దామోదర రాజ నర్సింహతో పాటు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్, రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న పాల్గొనసుండటంతో నియోజక వర్గానికి చెందిన మాదిగ నాయకులు తరలి వెల్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రూసేగాం భూమయ్య మాట్లాడుతు ఉద్యమ సాధనలో అమరులైన మాదిగ, అనుబంద కులాల అమరవీరులకు తాము జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉప కులాల అధ్యక్షులు కాశిరాం, నియోజక వర్గ ఇంచార్జి యాదగిరి, పెద్ద కొడప్‌గల్ మండల అధ్యక్షులు రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాల్‌రాజ్, , నాయకులు లక్ష్మణ్, సాయిలు, గాలప్ప, మారుతి పాల్గొన్నారు,

ఉపాధి హామీ పనుల పరిశీలన

బీబీపేట,ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): బీబీపేట మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో బాగంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను,భూగర్భజలాలను పెంపొందించే ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఎంపీడీఓ పూర్ణచంద్రోదయ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌పోజర్ విజిట్‌కు వెళ్లిన విద్యార్థులు

గాంధారి,ఫిబ్రవరి 25 (ఆంధ్ర జ్యోతి):గాంధారి మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 8,9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎక్స్‌జర్ విజిట్‌లో భాగంగా యాదాద్రి, స్వర్ణగిరి, సిద్దిపేట కోమటి చెరువులను సందర్శించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ గౌడ్ తెలి పారు. చారిత్రాక కట్టడాలు, పురాతన ఆలయాలు సందర్శించడం వల్ల నిర్మాణశైలీ, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలశాసనాల ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజాపండిత్, మల్లేష్,శ్రీదేవి, వనజ, రాధాదేవి, చక్రధర్, శరణ్య, సంగీత, జ్ఞానేశ్వర్, బాల్‌రెడ్డి, నాగలక్ష్మీ, సాయిలు పాల్గొన్నారు.



దేవాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వసలహాదారుడు షబ్బీర్‌అలీ

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటిప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అన్నారు. మంగళవారం పట్టణంలోని బార్‌కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ఓట్లను అభ్యర్థించారు. న్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నంచేస్తామని తెలిపారు. న్యాయవాదుల కోసం గళం వినిపించేందుకు శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయవాదులు మద్దతు ప్రకటించాలని కోరారు.

ఎల్లారెడ్డి: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఫోన్‌లో పట్టభద్రులతో మాట్లాడుతూ ప్రచారం చేపట్టారు. ఎల్లారెడ్డి మాజీ మున్సిఎల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాచాపూర్‌లో పట్టభద్రుల వద్దకు వెళ్లి ఫోన్ చేసి పట్టభద్రులైన ఓటర్లతో ఎమ్మెల్యేను మాట్లాడిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: బీర్కూర్ కిష్టాపూర్ గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువ నాయకుడు శశికాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శశికాంత్, పృథ్వీ, అశోక్, మేఘనాథ్, మదన్, పవన్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రులలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఓటర్లకు వివరించారు. ఆయనతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ:పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. నరేందర్‌రెడ్డికి ఓటు వేయాలని కాలనీలలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షమ్మీ, ముదాం రవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, పూలబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ యువజన నాయకులు ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయా పాఠశాలల్లో పట్టభద్రులతో సమావేశాలు నిర్వహించి ప్రచారం చేశారు. ఈనెల 27 ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లాల నిజామాబాద్ మెదక్ కరీంనగర్ అదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆదేశాలు మేరకు మద్నూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులైన ఓటర్లను కలిసి మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల యువజన నాయకులు తైదల్ వార్ రవి, అఖిల్, బండి హన్మాండ్లు, బాలు, యాదవ్. పాల్గొన్నారు.

రైతులు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి



సుల్తాన్‌పేటలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

● వ్యవసాయ అధికారి రాజు

మద్నూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సుల్తాన్‌పేట్ గ్రామంలో యాసంగిలో సాగు చేస్తున్న వరి పంటను మండల వ్యవసాయ అధికారి రాజు మంగళవారం పరిశీలించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం వల్ల భూగర్భ జలాలు అంతరిస్తున్నాయని బోరు వద్ద వరి వేసిన రైతులు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. బోర్లలో నీళ్లు రావడం తగ్గిపోయినట్లయితే తడుల పద్ధతి ద్వారా పొలాలకు నీళ్లు పెట్టుకోవాలని తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఏఈఓల దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివ్ లింగ్, రైతులు రాజేశ్వర్, బస్వంత్ రావు, ధనరాజ్, సంతోష్ సిందే, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలలో వందశాతం పన్నులు వసూలు చేయాలి

లింగంపేట, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయితీలలో కార్యదర్శులు 100శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని డీఆర్‌డీవో సురెందర్ అన్నారు. ఆయన మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. వేసవిలో గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు రాకుండా పంచాయితీ కార్యదర్శులు ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలలో మొక్కలను పెంచాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరిలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.



లింగంపేటలో సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ

మద్నూర్‌లో కత్తిపోట్లు

● ఒకరికి తీవ్ర గాయాలు

మద్నూర్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మంగళవారం ఉదయం మురుగు కాలువ విషయంలో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణ కత్తిపోట్లకు దారి తీసినట్లు మద్నూర్ ఎస్సై విజయ్ కొండ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఒక ఇంటి వద్ద ఇరుగు పొరుగు వారు మురుగు కాలువ విషయంలో పండరి, మాణిక్‌ల ఇద్దరి మధ్య గొడవ జరిగిందని, పెద్దమనుషులు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. కానీ ఆ విషయాన్ని మనసులో పెటుకొని మధ్యాహ్నం గ్రామ సమీపంలో ఉన్న లక్ష్మమ్మ ఆలయం వద్ద ఉన్న పండరిపై మాణిక్ కత్తితో పొడిచి హత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, కత్తిపోట్లకు గురైన బాధితునికి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.



కత్తిపోట్లకు గురైన పండరి



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - చావా
ప్రియా 70 - రిటర్న్ ఆఫ్ దా డ్రాగన్
ప్రియా 35 - తండేల్

బాన్సువాడ

మహేశ్వరి - తండేల్
వెంకటేశ్వర - రామం రాఘవం

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

